

# నీడల్లో నిజం

★

రచన : శ్రీ బెహరా ఉమామహేశ్వర రావు

అలా కళ్ళు మూసాడు మైకం కమ్మింది.

గోడగడియారం పన్నెండు గంటలు కొట్టింది.

దీపకు అటు, ఇటు మంచం మీద పొర్లు పడుతూ, 'మాష్టరు, మాష్టరు క్షమించండి!' గట్టిగా పలవరించాడు. ఇంతలో దీపకు తల్లి సీతమ్మకు మెలకువ వచ్చింది. మరల దీపకు మంచం మీద అటు, ఇటు పొర్లపడి 'నన్ను క్షమించండి, తప్పునాదే!' అని పలవరించాడు. సీతమ్మకు ఒక్కసారి గుండె ఝల్లుమంది. వెంటనే లేచి దీపకు మంచం దగ్గరకు చేరింది 'బాబూ! దీపకు, బాబూ...ఏమిట్రా పలవరింతలు' అంది.

మరల దీపకు పలవరించడం ప్రారంభించాడు. శరీరం చూసింది. జ్వరం తీవ్రంగా వుంది.

'ఏమండీ! ఏమండీ!' అంటూ భర్తను నిద్ర లేపింది.

'బాబూ నిద్రలో ఏవో కలవరింతలు' అంది.

వెంటనే నిద్రనుంచి లేచాడు ప్రభాకరం. దీపకు దగ్గరకు చేరాడు. మరల దీపకు 'నన్ను క్షమించండి! తప్పునాదే మాష్టారు' అని కలవరించాడు.

ఆ కలవరింత విని నాయుడు త్రుళ్ళిపడ్డాడు. బయట వరండాలో పడుకున్న ముత్యాలిని లేపి డాక్టరుని కబురు చేశాడు. ఫామిలీ డాక్టరు వచ్చి టెంపరేచర్ చూశాడు. ఇంజక్షన్ చేశాడు దీపకు పలవరింతలు ఆపలేదు. డాక్టరు కొంతసేపు దీపకు పరిస్థితి గమనించి,' చూడండి! మీరెవరో వెళ్ళి ఒక్కసారి ఆ మాష్టార్ని పిలవండి, ఆయన చేత మాట్లాడిస్తే ఆ పలవరింతలు కట్టవచ్చు' అని చెప్పి డాక్టరు వెళ్ళిపోయాడు.

సీతమ్మకు కళ్ళు వెంబడి నీరు ఆగలేదు, తరువాత ప్రభాకరం ముత్యాలుతో 'పద! మనం ఆ సత్యంగారిని పిలుచుకుని వద్దాం' అని బయలుదేరారు

ఆ రాత్రి సమయంలో టార్చిలైటు తీసుకొని ముత్యాలు వెంట బయలుదేరాడు ప్రభాకరం. నెమ్మదిగా నడుస్తున్నాడు. తాను చాల తొందరపడినట్లు అనిపించింది ప్రభాకరంకి. ముఖ్యంగా పోలీసు ఆఫీసర్లకి కోపం, తొందరపాటు పనికి రాదు. అని ఎన్నోసార్లు తన సబార్డినేట్లకు చెప్పి

తాను ఆచరణలో పెట్టలేక పోతున్నందుకు ఎంతో విచారిస్తున్నాడు. అయ్యో! కుర్రాడు చేసిన తొందరపాటుకి మాష్టారికి అనరాని మాటలు అన్నాను. అని మనసులో కలతచెందాడు ప్రభాకరం.

మనసులో పట్టలేని బాధతో ఏవేవో ఆలోచించుకుంటు మాష్టారి ఇంటికి చేరాడు తర్వాత తలుపు దగ్గరికి చేరి తలుపు తట్టాడు.

ఎన్నిసార్లు తలుపుతట్టి గట్టిగా కేక వేసి పిలిచినా లోపలి నుండి జవాబు లేదు వెంటనే అనుమానం కల్గింది ప్రభాకరంకి.

ముత్యాలు చేతిలో టార్చితీసుకొని తలుపు చూశాడు. ఒక్కసారి చీకటి చీల్చినట్లు వెలుగులో తాళం కప్ప కనిపించింది.

ఉలిక్కిపడి 'ముత్యాలూ! మాష్టారి ఇల్లు ఇదేనా?' అని అడిగాడు.

'ఇదే బాబూ!' అని నెమ్మదిగా ముత్యాలు సమాధానం ఇచ్చాడు.

'సరిగ్గా చూడుమిరా!'

'అవును బాబూ! ఇదే! సాయంత్రం నేనే కదా! పిలిచింది'.

ఆ మాటలు విన్న ప్రభాకరం మనసులో బాధను భరించ లేకపోయాడు. ఆ చీకట్లో ఎవరో రావడం గుర్తించాడు. అతడిని పిలచి, 'ఇది సత్యంగారి ఇల్లేనా?' అని అడిగాడు.

'ఆఁ...అవును'

'మరి తాళం కప్పవేసి ఉందేం?'

'ఆఁ అవును...నిజంగా సాయంత్రం ఇల్లు ఖాళీచేసారు'.



మన్నికకు, అహ్లాదానికి...
పంజా టెక్స్ వారి
మాస్టర్ ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

'ఏం...ఎందుకు?'

'పాపం! ఏం చేస్తారు మరి. ఆరు నెలలై జీతాలు లేవట. ఇంటాయన పోరుపడలేక ఖాళీ చేసారు' అని చీకట్లో చెప్పుకుంటూ అడుగు ముందుకు వేసాడు.

ప్రభాకరం చేసేది లేక 'అయితే ఎక్కడ ఉన్నారు?' అని అడిగాడు.

'ఈ ప్రక్కపేటలో అనుకుంటాను' కాస్త ఆగి చెప్పాడు.

'అయితే ఆయన ఇల్లు మీకు తెలుసా?'

'ఆ దేమో' అంటూ విసుగ్గా, వెళ్ళిపోయాడు.

ఆ మాటలువిన్న ప్రభాకరంకి గుండెలో పిడుగు పడ్డట్లు అనిపించింది. కాని చేసేది లేదు. అందుకే ముత్యాలు సాయంతో ఇంటి ముఖం పట్టాడు.

(సంపూర్ణం)

★

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600 079.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.